ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజల భాగస్వామ్యం, ఆవిష్కరణలు, సామూహిక సంకల్పం ద్వారానే 'వికసిత్ భారత్ 2047' స్వప్నం సాకారమవుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.
2. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన ను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అమలు చేయనుంది.
3. ఈ నెల 21న నిర్వహించనున్న నీట్-యుజి 2026 పునఃపరీక్షకు సంబంధించిన పరీక్ష రాసే నగరాన్ని తెలియజేసే పత్రాన్ని **NTA** విడుదల చేసింది.
4. కర్ణాటక, కేరళ, మాహె, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

--------------------------------------

**BIRLA-CONCLAVE**

ప్రజల భాగస్వామ్యం, ఆవిష్కరణలు, సామూహిక సంకల్పం ద్వారానే 'వికసిత్ భారత్ 2047' స్వప్నం సాకారమవుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ ఆయన.... అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి అందేలా చూడాలంటే వ్యవస్థాపకత, దేశ నిర్మాణం పరస్పరం పని చేయాలని చెప్పారు.

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారే పథంలో అందరినీ కలుపుకుపోయే సామాజిక బాధ్యత, క్రియాశీలక ప్రజా భాగస్వామ్యం మార్గదర్శకాలుగా ఉండాలని స్పీకర్ అన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ... విద్యావంతులు, నైపుణ్యం కలిగిన, సాంకేతికంగా సాధికారత సాధించిన యువతే వికసిత్ భారత్ 2047 కు మూలస్తంభమని అన్నారు.

భారత్ ను ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు - ఆవిష్కరణలు, కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతికతలను అవలంభించాలని యువతకు పిలుపునిచ్చారు. భవిష్యత్ లో యువత ఉద్యోగాలు కోరుకునే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వారిగా మారాలని కోరారు.

**NSD**

---------------------------------

**WB-AB PM-JAY**

ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అమలు చేయనుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం కోసం నేషనల్ హెల్త్ అథారిటీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈరోజు ఒక అవగాహనా ఒప్పందం పై సంతకాలు చేస్తాయి. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి సమక్షంలో న్యూఢిల్లీలో ఈ ఒప్పందం జరగనుంది.

దేశవ్యాప్తంగా ఉన్న పౌరులందరికీ సమానమైన, సులభంగా అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించే క్రమంలో ఈ పరిణామం ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ అమలు ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది అర్హులైన లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నుండి ఆర్థిక రక్షణ లభించడంతో పాటు, దేశవ్యాప్తంగా ఎక్కడైనా ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందేందుకు  వీలవుతుంది. అలాగే, నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలను పొందడం ద్వారా ఇది రాష్ట్ర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది.

**NSD**

---------------------------------

**GOYAL-MUMBAI SMART UTILITY**

జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరిశుభ్రమైన, సురక్షితమైన ప్రజా పారిశుధ్య సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఉత్తర ముంబైలోని దహిసర్ లో ప్రజా సౌకర్యాల కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ.... మెట్రో స్టేషన్ సమీపాల్లో శౌచాలయాలు, పురుషులు, మహిళలకు ప్రత్యేక విభాగాలు, సీసీటీవీ నిఘా, దివ్యాంగుల కోసం ప్రత్యేక వసతులు ఉంటాయని చెప్పారు.

**NSD**

---------------------------------

**Amit Shah**

మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాపై తరచుగా ఆపరేషన్లు నిర్వహించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు దోహదపడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈశాన్య రాష్ట్రమైన త్రిపుర సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి బీఎస్ఎఫ్ త్రిపుర ఫ్రాంటియర్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మంత్రి మాట్లాడుతూ.... అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి జరిగే ఆర్థిక లావాదేవీలు, భవనాల నిర్మాణం, ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై మరింత కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల భూ రికార్డులను పరిశీలించాలని కూడా హోం మంత్రి ఆదేశించారు.

**NSD**

---------------------------------

**NTA-RE-EXAM**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ NTA, ఈ నెల 21న నిర్వహించనున్న నీట్-యుజి 2026 పునఃపరీక్షకు సంబంధించిన పరీక్ష రాసే నగరాన్ని తెలియజేసే పత్రాన్ని విడుదల చేసింది. దేశంలోని 551 నగరాల్లో, విదేశాలలోని 14 నగరాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు ఆఫ్‌లైన్ పద్ధతిలో ఈ పునఃపరీక్ష జరగనుంది.

అయితే, ఈ ఎగ్జామ్ సిటీ ఇంటిమేషన్ స్లిప్ అనేది హాల్ టికెట్ కాదని, అభ్యర్థులకు తమ పరీక్షా కేంద్రం ఏ నగరంలో ఉందో ముందుగా తెలియజేయడానికి మాత్రమే దీనిని జారీ చేస్తున్నామని NTA స్పష్టం చేసింది. పరీక్షకు, అడ్మిట్ కార్డ్ విడుదలకు సంబంధించిన తాజా ప్రకటనల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్లను చూస్తూ అప్‌డేట్‌గా ఉండాలని ఏజెన్సీ కోరింది. వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ ఏడాది మే 3న జరిగిన నీట్-యుజి పరీక్షను, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న NTA రద్దు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ వ్యవహారాన్ని CBI దర్యాప్తు చేస్తోంది.

**NSD**

---------------------------------

**JITENDRA-12 YEARS**

భారత **అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ** - ప్రస్తుతం సుమారు **900 కోట్ల అమెరికా డాలర్లు** విలువ కలిగి ఉందని , ఇది వచ్చే **7–8 సంవత్సరాల్లో సుమారు 45 బిలియస్ డాలర్లకు** పెరుగుతుందని కేంద్ర **శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్** తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి... స్టార్టప్ రంగం 2014లో సుమారు **400 స్టార్టప్స్** నుంచి ప్రస్తుతం **2.3 లక్షలకు పైగా** విస్తరించిందని, ఇవి దాదాపు **25 లక్షల ఉద్యోగాలను** సృష్టించాయని పేర్కొన్నారు.

భారత్ చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో విజయవంతంగా ల్యాండింగ్ చేయడం ప్రజల్లో అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తిని పెంచిందని, అలాగే గత మిషన్లు చంద్రుడిపై **నీటి అణువుల ఉనికిని నిర్ధారించాయని** చెప్పారు. ప్రభుత్వ దీర్ఘకాల లక్ష్యం - కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా, **2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం** లక్ష్యాన్ని సాధించడానికి సహకరించే ఒక శక్తివంతమైన సమాజాన్ని నిర్మించడం అని మంత్రి అన్నారు.

**NSD**

---------------------------------

**IMD-WEATHER**

నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈరోజు కర్ణాటక, కేరళ, మాహె, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో అక్కడక్కడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే 3-4 రోజుల్లో హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిత్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్, ఉత్తరాఖండ్‌లలో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని కూడా ఐఎమ్‌డి పేర్కొంది.

**NSD**

---------------------------------

**FRENCH OPEN-TENNIS**

టెన్నిస్‌లో, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ - ఇటలీకి చెందిన ఫ్లావియో కోబొల్లిని ఓడించి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ ను కైవసం చేసుకున్నాడు. అలెగ్జాండర్ 6-1, 4-6, 6-4, 6-7, 6-1 తేడాతో విజయం సాధించాడు. 1937లో హెన్నర్ హెంకెల్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన మొదటి జర్మన్ ఆటగాడిగా అలెగ్జాండర్ నిలిచాడు. అంతేకాకుండా, 1996లో బోరిస్ బెకర్ ఆస్ట్రేలియన్ ఓపెన్ సాధించిన తర్వాత ఒక గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి జర్మన్ వ్యక్తిగా రికార్డు సృష్టించాడు.

**NSD**

---------------------------------

**GOVT-LPG**

అంతర్జాతీయంగా LPG ధరలు గణనీయంగా పెరుగుతున్నప్పటికి, దేశంలోని ప్రజలు ప్రపంచంలోని ఇతర దేశాల కంటే తక్కువ ధరలకే వంటగ్యాస్ ను పొందుతున్నారని ప్రభుత్వం తెలిపింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల ధరలతో పోలిస్తే భారత్ లో వంట గ్యాస్ ధర తక్కువని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారునికి ఏటా మొదటి నాలుగు రీఫిల్‌లపై

మూడు వందల రూపాయల ప్రత్యక్ష సబ్సిడీ లభిస్తుందని, దీనివల్ల వారు 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్‌కు 642 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

హోర్ముజ్ జలసంధిలో ఏర్పడిన అంతరాయాల కారణంగా గల్ఫ్ దేశాల నుండి సరఫరా తగ్గడంతో.. ఈ ఏడాది ఫిబ్రవరి, జూన్ మధ్య ఎల్‌పీజీకి ప్రామాణికమైన 'సౌదీ సిపి' దాదాపు 46 శాతం పెరిగిందని, దీనివల్ల 14.2 కిలోల సిలిండర్ సరఫరా వ్యయం 16 వందల రూపాయల పైగా చేరిందని, దీంతో ఈ ధరల పెంపు జరిగిందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

---------------------------------

**SJ MP-1 08/06/2026**

**BIRLA-CONCLAVE**

Lok Sabha Speaker Om Birla has asserted that the vision of Viksit Bharat 2047 can only be realized through public participation, innovation, entrepreneurship, and collective resolve. Addressing a conclave in New Delhi, he emphasized that entrepreneurship and nation-building must progress hand in hand to ensure that the benefits of development reach every section of society. Lok Sabha Speaker noted that India's journey toward becoming a developed nation must be guided by inclusive growth, social responsibility, and active citizen engagement. Highlighting the role of youth in shaping the future, Mr Birla stated that educated, skilled, and technology-enabled young people constitute the greatest strength of Viksit Bharat 2047. He urged the younger generation to embrace innovation, artificial intelligence, and emerging technologies to position India as a global leader. Mr Birla observed that the coming era will be driven by knowledge and innovation, calling upon the youth to become job creators rather than job seekers.

**CB/SAKLEN/0433/HRS**

**BAIG::AK NP-I 07.06.2026**

**GOYAL-MUMBAI SMART UTILITY**

Union Commerce and Industry Minister Piyush Goyal has inaugurated a smart public utility centre at Ganpat Patil Nagar in Dahisar area of north Mumbai. The facility has been developed as a community utility centre equipped with modern toilets, bathing units, drinking water facilities and laundry services with washing machines. Addressing the gathering today, Mr.Goyal said similar smart public utility complexes at Sawarpada in Borivali East, near Mandapeshwar Metro station in Borivali West and at Sambhaji Nagar in Kandivali East are nearing completion.He said each complex will have around 29 to 31 toilets, separate sections for men and women, CCTV surveillance and facilities for specially-abled persons. The Union minister added that the initiative aims to provide clean, safe and dignified public sanitation facilities in densely populated areas in line with the Swachh Bharat mission.<><><>

**ANKITA APTE / DEVAPRIYO /MUMBAI /MAIL/0210 HRS**

**SWATI EP-I 07/06/2026**

**IMD-WEATHER**

The Southwest Monsoon has further advanced into some more parts of westcentral and entire northeast Bay of Bengal today. According to the India Meteorological Department (IMD), southwest monsoon also advanced into some more parts of northwest Bay of Bengal, entire Nagaland, Manipur, Mizoram, and some parts of Tripura, Assam and Arunachal Pradesh today. The weather agency predicted heavy to very heavy Rainfall with isolated at isolated places over Coastal Karnataka, Interior Karnataka, Kerala, Mahe, Sub Himalayan West Bengal and Sikkim tomorrow. The IMD said that isolated to scattered rainfall is likely over Himachal Pradesh,Jammu and Kashmir, Ladakh, Gilgit-Baltistan-Muzaffarabad and Uttarakhand during the next 4-5 days.

Meanwhile, various parts of the national capital received light to moderate rainfall this evening. The rainfall brought relief to the residents of the city from the hot and humid weather. The maximum temperature recorded in the national capital was 41.6 degree celcius and minimum temperature was 27.7 degree celcius today. <><><>

**SAKLEN/2008 HRS**

**SJ** **MP-I**
**08.06.2026**
**WB-AB PM-JAY**

West Bengal is set to become the 36th State to implement Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana (AB PM-JAY) which is the world's largest publicly funded health assurance scheme. National Health Authority and Government of West Bengal will sign a Memorandum of Understanding today for the implementation of AB PM-JAY in the State. The MoU will be signed in New Delhi in presence of Union Minister for Health and Family Welfare J.P. Nadda and West Bengal Chief Minister Suvendu Adhikari. The development marks a major milestone in the journey towards achieving equitable and accessible healthcare for all citizens across the nation. The implementation of AB PM-JAY in West Bengal is expected to extend financial protection against catastrophic health expenditure to millions of eligible beneficiaries in the State while enabling seamless portability of healthcare benefits across the country. It will also strengthen the State's healthcare ecosystem by enhancing access to quality and affordable healthcare services. Ayushman Bharat PM-JAY provides health cover of up to five lakh rupees per family per year for secondary and tertiary care hospitalization to eligible beneficiaries. Since its launch, the scheme has emerged as a cornerstone of India's healthcare transformation, reducing out-of-pocket expenditure and improving access to quality treatment through a vast network of empanelled public and private hospitals.

CB/**ANAND/0429**

**AMIT SHAH - BORDER**

Union Home Minister Amit Shah has called for a sharper vigil on financial transactions, construction of buildings and sale and purchase of properties along the international borders. The directive came during a meeting chaired by Mr Shah at BSF's Tripura Frontier headquarters regarding the border areas of the northeastern state. Home Minister also directed that an examination of land records of the last five years be conducted. Mr Shah said frequent operations against drug and arms trafficking must be conducted, and the entire chain of contributors to drug trafficking must be dealt with a ruthless approach. He said that ensuring financial discipline in the border districts is the responsibility of the states.

Mr Shah directed that collectors and GST officials be trained, and that the Central Board of Direct Taxes (CBDT) conduct a survey on fake currency. Home Minister said that camps must be organised to train people living along the border to tackle the threats of narcotics and firearms and instructed that the presence of 'patwaris' (sentinels), local police and BSF personnel be ensured in these camps.

**GOVT-LPG**

Government today said that Indian households continue to receive cooking gas at among the lowest prices globally despite a sharp rise in international LPG prices. In a statement, the Petroleum and Natural Gas Ministry said that the Indian cylinder is cheaper than in any neighbouring country and far below the price in advanced economies such as the United States, Australia and Canada. It noted that a beneficiary of the Pradhan Mantri Ujjwala Yojana (PMUY) pays 642 rupees for a 14.2-kg LPG cylinder after receiving a direct benefit transfer of 3 hundred rupees on the first four refills annually, while the retail price for a general consumer in Delhi stands at 942 rupees.

The Ministry clarified that the price increased after the Saudi CP benchmark for LPG rose by about 46 per cent between February and June this year as the Hormuz disruption tightened Gulf supply, taking the cost of supplying a 14.2 kg cylinder to over 16 hundred rupees. It underlined that the government has absorbed a substantial part of the increase to shield consumers from the impact of volatile global energy markets.

The Ministry highlighted that the effective price paid by Ujjwala beneficiaries remains lower than cooking gas prices in neighbouring countries, including Pakistan, Nepal, Bangladesh and Sri Lanka.

Highlighting energy security measures during the West Asia crisis, the government said India was among the few countries that managed to keep its energy cargoes moving through the Strait of Hormuz despite severe disruptions in maritime traffic. It said there has been no shortage of petroleum products in the country, and LPG bottling and distribution operations have continued normally.

**JITENDRA-12 YEARS**

Union Science and Technology Minister Dr. Jitendra Singh has said the Narendra Modi government has transformed India in the past 12 years into an aspirational nation driven by opportunity, innovation, and self-belief. Speaking to the media, Dr. Singh said, governance reforms, technological democratisation, and citizen-centric policies have fundamentally changed the way people of the country view their future prospects. He said India's space economy, currently valued at nearly 9 billion US dollars, is expected to grow to about 45 billion dollars over the next seven to eight years. The Minister added that the startup ecosystem has expanded from around 400 startups in 2014 to more than 2.3 lakh at present, generating nearly 25 lakh jobs.

Dr. Singh also highlighted that India's successful lunar landing near the Moon's south pole had boosted public interest in science, while earlier missions had provided evidence of water molecules on the Moon. He said strategic sectors such as space and parts of the nuclear ecosystem have been opened to private participation, marking a major policy shift. The Minister said the government's long-term goal is not just economic growth, but building an empowered and aspirational society contributing to the vision of a developed India by 2047.

**SJ** **MP-I**

**08/06/2026**

**NTA-RE-EXAM**

The National Testing Agency (NTA) has released the exam city intimation slip for the NEET-UG 2026 re-examination, scheduled to be held on 21 of this month. According to a public notice issued by the agency, the re-examination will be conducted in pen-and-paper mode from 2 pm to 5:15 pm across 551 cities in India and 14 cities abroad. The NTA clarified that the exam city intimation slip is not the admit card and is being issued solely to inform candidates about the city where their examination centre will be located. The agency further urged candidates to stay updated through its official websites for the latest announcements regarding the examination and admit card release. The NEET-UG for admissions into medical courses took place on May 3 this year but was cancelled by the NTA on May 12 amid allegations of paper leak. The CBI is currently investigating this matter, and a retest is scheduled for June 21.

**PTI/0441/HRS**

**SJ** **MP-II**

**08.06.2026**

**FRENCH OPEN-TENNIS**

In tennis, Germany's Alexander Zverev clinched his maiden Grand Slam title, defeating Italy's Flavio Cobolli in a thrilling five-set final to win the French Open crown at Roland Garros. The world number three prevailed 6-1, 4-6, 6-4, 6-7, 6-1 in a four-hour-and-20-minute contest on Court Philippe-Chatrier. The victory ended Zverev's long wait for a major title after runner-up finishes at the US Open in 2020, the French Open in 2024, and the Australian Open in 2025.

The 29-year-old became the first German man to win the French Open since Henner Henkel in 1937. He has also become the first German man to capture a Grand Slam title since Boris Becker's Australian Open triumph in 1996. Despite the defeat, Cobolli reached his first Grand Slam final and securing a place in the world's top ten for the first time.

**<><><>CB/PTI/0420/HRS**